
TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 211 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ గురువారం.26.02.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




## మానవత్వాన్ని మంట కలిపారు

మహబూబ్‌నగర్ .అమృత్ తెలంగాణ: నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న స్వామి జాతరలో కుల వివక్ష కారణంగా రెండు నెలల పసిపాప మృతిచెందిన ఘటనపై నాగర్‌కర్నూల్‌లో జరుగుతున్న ధర్నా శిబిరానికి పలు రాజకీయ, ప్రజాసంఘాల నాయకులు వచ్చి బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి మద్దతు తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్), ఎమ్మెల్సీ గోరంటి వెంకన్న, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ తదితరులు బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మాట్లాడారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం, పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెరలో మాటలకందని మహా విషాదం చోటు చేసుకుందని, సభ్య సమాజం తలదించుకునేలా పెత్తందార్ల వ్యవహార శైలి ఉందని అన్నారు. గుండెలు అవిసిపోయేలా హృదయవిధారకమైన ఘటన జరిగినప్పటికీ పోలీసులు నిందితులను అరెస్టు చేయకపోవడం అప్రజాస్వామికమని తెలిపారు.

పేదలు దర్శనానికి వెళితే మరణ శాసనం లిక్కించిన పెత్తందారులను జైళ్లకు పంపాల్సిందేనన్నారు. ఇలాంటి అమానవీయ ఘటనలు జరిగినప్పుడు పోలీసులు సుమోటోగా కేసును స్వీకరించాల్సింది పోయి బాధితులు దరఖాస్తు పెట్టినా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. పసిపాపకు పాలు పట్టాల్సిన తల్లి కన్నీరు పెట్టుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేవుడి దర్శనానికి వెళ్లిన వారిని కులం పేరుతో అడ్డుకుని దాడి చేయడమే కాకుండా, బాధితులపైనే ఎదురు కేసులు పెట్టడం దారుణమన్నారు. రాష్ట్రంలో పాలకులు రాజ్యాంగాన్ని సైతం ఖననం చేశారని, పోలీసులు అధికార పార్టీకి కొమ్ముకాస్తూ సామాన్యులకు న్యాయం దూరం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పసికందు మృతికి కారణమైన ఎనిమిది మంది నిందితులను వెంటనే అరెస్టు చేయాలని, బాధిత కుటుంబానికి రూ.కోటి పరిహారంతో పాటు ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఉద్యమాల పురటి గడ్డలో ఇలాంటి ఘటన దారుణం : గోరటి వెంకన్న

ప్రముఖ నాయకులు, మాజీ మంత్రి మహేంద్రనాథ్‌తో పాటు అనేక ఉద్యమకారులకు పురుడు పోసుకున్న ఈ నేలలో పసికూనను పొట్టన పెట్టుకోవడం దారుణమని ఎమ్మెల్సీ, ప్రముఖ కవి, ప్రజావాగ్గేయకారుడు గోరటి వెంకన్న అన్నారు.



ప్రభుత్వాలు వస్తుంటాయి.. పోతుంటాయి.. పాలకులు ఎవరైనా సామాజిక బాధ్యతను విస్మరించరాదన్నారు. దోషులను అరెస్టు చేసి సామాజిక న్యాయాన్ని కాపాడే విధానం ఇక్కడినుండే ప్రారంభం కావాలని తెలిపారు. ఉద్యమాల చిరునామాగా నిలిచే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఇలాంటి ఘటనలు జరగడం దారుణమని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

పసికందు మరణంపై సీఎం స్పందించాలి : భూపాల్

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ మాట్లాడుతూ.. ప్రపంచం నివ్వెర పోయేలా పోలీసులు, అధికార పార్టీ నాయకులు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ జిల్లా వాసిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి పసిపాప మరణంపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం స్పందించి దోషులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హత్యా నేరంతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, అంజయ్య యాదవ్, జైపాల్ యాదవ్, మర్రి జనార్దన్ రెడ్డి, అంతటి కాశన్న, బీఎస్పీ నాయకులు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గ్లాసెడు పాలూ గరళమే?



కరీంనగర్ :అమృత్ తెలంగాణ: ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ప్రమాణాల ప్రకారం ప్రతి మనిషికి రోజుకు కనీసం 180 మిల్లీలీటర్ల పాలు అవసరం. రాష్ట్రంలో రోజుకి సుమారు 20లక్షల లీటర్ల పాలు ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి అవుతున్నాయి. రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న పాలు రాష్ట్ర అవసరాలను తీర్చే స్థాయిలో లేవు. పాడి పశువుల సంఖ్య తగ్గడం వల్ల పాల ఉత్పత్తిలో గణనీయమైన కొరత వచ్చిందని అధికారులు అంటున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 33 లక్షల జనాభా లెక్కన చూస్తే, రోజువారీ అవసరాలకు దాదాపు 5.5 లక్షల నుంచి 6.5 లక్షల లీటర్ల పాలు కావాలి. కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి దానికి భిన్నంగా ఉంది. ఉమ్మడి జిల్లాలోని గణాంకాలను పరిశీలిస్తే విస్తుపోయే నిజాలు వెలుగుచూస్తున్నాయి.

జిల్లాలో ఉన్న సుమారు 5.12 లక్షల పాడి పశువుల (గేదెలు, ఆవులు) ద్వారా ఉత్పత్తి అవుతు న్నది కేవలం 1.80 లక్షల నుంచి 2.20 లక్షల లీటర్లు మాత్రమే. శుభకార్యాలు, టీ కొట్లు, ఇతర వ్యాపార అవసరాలను పరిగణనలోకి తీసుకుంటే ఈ డిమాండ్ 6.5లక్షల లీటర్లవరకు ఉంటుంది. అంటే డిమాండ్‌కు,సరఫరాకు మధ్య సుమారు 4 లక్షల లీటర్ల భారీ అగాధం ఉంది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్యాకెట్ పాలు కొంతమేర భర్తీ చేస్తున్నా, మిగిలిన లక్షల లీటర్ల పాలు ఎక్కడి నుంచి వస్తున్నా యన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఈ భారీ లోటును పూడ్చడానికి బయటి ప్రాం తాల నుంచి వచ్చే ప్యాకెట్ పాలు, ప్రయివేట్ డెయిరీలే దిక్కవుతున్నా ఈ ఖాళీని పూరించడానికే అక్రమార్కులు 'కల్తీ' అస్త్రాన్ని వాడుతున్నారనేది స్పష్టమవుతోంది.

కనుమరుగవుతున్న పశుసంపద

పశుగణనలో పశువుల సంఖ్య గణనీయంగా తగ్గింది. 2019లో అవుల సంఖ్య 42,32,383 ఉండగా ఇప్పుడు 30,69,524కు తగ్గింది. గేదెల సంఖ్య 42,26,603 నుంచి 30,52,102కి తగ్గాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా లో పశువుల సంఖ్య గణనీయంగా తగ్గుతోంది. పదేండ్ల క్రితం 8 లక్షలకు పైగా ఉన్న ఆవులు, గేదెల సంఖ్య ఇప్పుడు 5.12 లక్షలకు పడిపోయింది. హార్వెస్టర్ల వాడకం పెరగడంతో గడ్డిని పొలాల్లోనే కాల్చివేస్తున్నారు. ఫలితంగా పశుగ్రాసం కొరత ఏర్పడింది. మరోవైపు దాణా ధరలు ఆకాశాన్ని తాకడం, ప్రభుత్వం నుంచి అందుతున్న రాయితీలు, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్‌కే వీవై) వంటి పథకాలు నిలిచిపోవడంతో రైతులు పాడిని భారంగా భావించి విక్రయిస్తున్నారు.

అటకెక్కిన తనిఖీలు.. అధికారుల ఉదాసీనత

రాజమండ్రి ఘటన తర్వాత అయినా అధికారులు మేల్కొనాల్సిన అవసరం ఉంది. ఆహార నియంత్రణ విభాగం నామమాత్రంగానే పనిచేస్తోందనే విమర్శలు ఉన్నాయి. కరీంనగర్ ఫుడ్ సేఫ్టీ అధికారి ఇన్‌చార్జిగా ఉండటం వల్ల పర్యవేక్షణ కరువైంది. బల్దియా పరిధిలోనూ ప్రజారోగ్య విభాగం హోటళ్లు, డెయిరీలపై దాడులు చేయడం మర్చిపోయింది. ఫలితంగా వారం రోజుల పాటు నిల్వ ఉండే ప్యాకెట్ పాలు, నాణ్యత లేని గడ్డ పెరుగు విచ్చలవిడిగా మార్కెట్లోకి వస్తున్నాయి.

కల్తీ 'కెమిస్ట్రీ' ఇదే!

కేవలం 10 లీటర్ల పాలను 20 లీటర్లుగా మార్చే అద్భుత విద్యను కల్తీ మాఫియా కనిపెట్టింది. ఇందులో వాడే పదార్థాలు వింటే ఒళ్లు గగుర్పొడుస్తుంది. చిక్కదనం కోసం యూరియా, వరి పిండి, గంజి పౌడర్, చివరకు డిటర్జెంట్లను కూడా వాడుతున్నారు. పాల నిల్వ కోసం, పాలు విరిగిపోకుండా ఉండేందుకు ఫార్మలిన్, సోడియం హైడ్రాక్సైడ్ వంటి ప్రమాదకర రసాయనాలను కలుపుతున్నారు. పాల దిగుబడి కోసం పశువులకు నిషేధిత 'ఆక్సిటోసిన్' ఇంజక్షన్లు ఇచ్చి పాలను పిండుతున్నారు.

దీనివల్ల పాలు తాగే చిన్నారుల్లో హార్మోన్ల అసమతౌల్యం ఏర్పడి అకాల యవ్వనం, ఇతర సమస్యలు తలెత్తుతున్నాయి.

## ఉగ్రవాద పోరులో అండగా ఉంటాం

జెరూసలేం :అమృత్ తెలంగాణ: ఉగ్రవాద పోరులో అండగా ఉంటామనీ, ఇజ్రాయిల్‌పై 2023 అక్టోబర్‌లో హమాస్ చేసిన దాడిని ప్రధాని మోడీ ఖండించారు. హమాస్ దాడిని అనాగరిక చర్యగా విమర్శించారు. ఇజ్రాయిల్‌కు అండగా ఉంటామని చెప్పారు. రెండురోజుల పర్యటనలో భాగంగా బుధవారం ఆ దేశ పార్లమెంట్‌లో మోడీ ప్రసంగించారు. హమాస్ దాడి గురించి మాట్లాడుతూ... "మీ బాధను మేం అనుభవిస్తున్నాం. మీ బాధను పంచుకుంటాం. ప్రస్తుతం, భవిష్యత్‌లో కూడా ఇజ్రాయిల్‌పై పూర్తి నమ్మకంతో ధృఢంగా భారత్ నిలుస్తుంది" అని మోడీ చెప్పారు. ప్రజలను చంపడాన్ని, ఉగ్రవాదాన్ని ఏ కారణమూ సమర్థించదని అన్నారు. "భారత్ కూడా ఉగ్రవాద బాధను భరించింది. 26/11 ముంబయి దాడుల్లో ఇజ్రాయిల్ పౌరులతో సహా అనేక మంది అమాయక ప్రజల ప్రాణాలను కోల్పోయిన సంఘటనలను మేం ఎల్లప్పుడు గుర్తుంచుకుంటాం. ఉగ్రవాదంపై సహనం లేని, రాజీలేని విధానాన్ని మేం కలిగి ఉన్నాం. ఇందులో ఎటువంటి ద్వంద్వ ప్రమాణాలూ లేవు" అని మోడీ తెలిపారు. శాంతి మార్గం ఎల్లప్పుడూ సులభం కాదని, కానీ ఈ ప్రాంతంలో చర్చలు, శాంతి, స్థిరత్వం కోసం ఇజ్రాయిల్‌తో ప్రపంచంతో పాటు భారత్ కలిసి ఉంటుందని మోడీ చెప్పారు.

ఈ ప్రాంతంలో శాంతికి యూఎన్ భద్రతా మండలి ఆమోదించిన గాజా శాంతి ఒప్పందం ఒక మార్గాన్ని అందిస్తుందని ఆయన తెలిపారు. భారత్‌లో యూదు ప్రజలు ఎలాంటి హింస, వివక్ష లేకుండా జీవిస్తున్నారని చెప్పారు. "భారత్‌లో యూదులు తమ విశ్వాసాలను కాపాడుకు న్నారు. సమాజంలో పూర్తిగా కలిసిపోయారు" అని మోడీ తెలిపారు. ప్రస్తుత అనిశ్చిత ప్రపంచంలో భారత్, ఇజ్రాయిల్ వంటి విశ్వసనీయ భాగస్వాముల మధ్య బలమైన రక్షణ భాగస్వామ్యం చాలా ముఖ్యమని కూడా మోడీ తెలిపారు. త్వరలోనే



భారత్ ప్రపంచ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందనీ, మరోవైపు ఇజ్రాయిల్ ఆవిష్కరణ, సాంకేతిక రంగాలల్లో శక్తివంతమైన దేశమని చెప్పారు. భారత్, ఇజ్రాయిల్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడమే లక్ష్యమని మోడీ అన్నారు. మోడీకి ఇజ్రాయిల్ పార్లమెంట్ 'స్పీకర్ ఆఫ్ ది నెస్సెట్ పతకం'ను ప్రదానం చేసింది. నెస్సెట్ అత్యున్నత గౌరవంగా భావించే ఈ పతకాన్ని భారత్–ఇజ్రాయిల్ మధ్య వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేయడానికి చేసిన అసాధరణ కృషికి గుర్తింపుగా ప్రదానం చేస్తున్నట్టు పార్లమెంట్ తెలిపింది.

మోడీ ప్రసంగాన్ని బహిష్కరించిన ప్రతిపక్షాలు

భారత ప్రధాని మోడీ పర్యటనకు ముందు ఇజ్రాయిల్ పార్లమెంట్‌లో గందరగోళం చెలరేగింది. ఇజ్రాయిల్‌లోని ప్రతిపక్ష పార్టీలు నెస్సెట్ (ఇజ్రాయిల్ పార్లమెంట్)లో మోడీ ప్రసంగాన్ని బహిష్కరించాయి. నెస్సెట్ స్పీకర్ అమీర్ ఒహానా నిర్ణయంతో వివాదం ప్రారంభమైంది. నెతన్యాహు ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆదేశాలను విస్మరిస్తోందని, దీనితో భారత ప్రధాని ప్రసంగానికి హాజరు కాకూడదని నిర్ణయించాయి. ప్రతిపక్షాల బహిష్కరణతో భారత ప్రధాని పర్యటన చుట్టూ అసౌకర్య వాతావరణాన్ని ఏర్పర్చింది. మోడీ ప్రసంగించే సమయంలో పార్లమెంటులో సగం సీట్లు ఖాళీగా ఉండటం ప్రతికూల సందేశాన్ని పంపినట్టయ్యింది. ఈ పరిస్థితిని నివారించడానికి ఉన్న సభ్యులను నిలబెట్టి మోడీ..మోడీ అంటూ నినాదాలు చేయించటం గమనార్హం.

ఇజ్రాయిల్‌లో రెండోసారి పర్యటించిన మోడీ

ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం "ఇజ్రాయిల్ , భారత్ మధ్య అద్భుతమైన పొత్తు ఉన్నది. మేం అన్ని రకాల సహకారాన్ని చర్చించబోతున్నాం" అని వివరించింది. గతేడాది ఇజ్రాయిల్ ఆర్థిక మంత్రి బెజలెల్ స్మోట్రిచ్ న్యూఢిల్లీ పర్యటన సందర్భంగా ఇజ్రాయిల్ , భారత్ పరస్పర వాణిజ్యాన్ని విస్తరించడానికి పెట్టుబడి ఒప్పందంపై సంతకం చేశాయి. 2023 అక్టోబర్‌లో ఇజ్రాయిల్‌పై హమాస్ దాడి అనాగరికమంటూ తీవ్రంగా ఖండించారు. గాజాలో ఇజ్రాయిల్ జరుపుతున్న మారణహోమంలో చిన్నారులు మహిళలుసహా 75 వేలమందికిపైగా ప్రాణాలు కోల్పోయినా, దాని గురించి తన ప్రసంగంలో మోడీ ప్రస్తావించకపోవడం గమనార్హం.

ప్రధాని మోడీ అండగా నిలిచారు

ఇజ్రాయిల్ పార్లమెంట్‌లో సభ్యులు లేచి నిలబడి ఘనంగా స్వాగతం పలికారు. అంతకు ముందు పార్లమెంట్‌లోని అతిథుల పుస్తకంలో మోడీ సంతకం చేశారు. మోడీని పొగడ్తలో ముంచెత్తిన నెతన్యాహు, 'ప్రధాని మోడీ మనకు అండగా నిలిచారు.' ఇజ్రాయిల్‌కు మంచి మిత్రుడు అని వ్యాఖ్యానించారు. దాదాపు 150కోట్ల మంది ప్రజా శక్తి కలిగిన భారత్ మహత్తరమైన శక్తి కలిగిన దేశం. దానితో పోలిస్తే ఇజ్రాయిల్ చాలా చిన్నది, అయినా శక్తివంతమైనదే, మన రెండు దేశాల మధ్య పొత్తు మన వ్యక్తిగత శక్తుల కన్నా అనేక రెట్లు ఎక్కువ. మీరు మాతో నిలిచారు." అని నెతన్యాహు పార్లమెంట్ నుద్దేశించి మాట్లాడుతూ వ్యాఖ్యానించారు.

## జస్టిస్ ఘోష్ కమిషన్ చెల్లదు




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: కాళేశ్వరం ప్రాజెక్టులోని పిల్లర్ నెంబర్ 20 బీటలు వారడంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్ ఇచ్చిన రిపోర్టును కొట్టేయాలంటూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు వేర్వేరుగా వేసిన పిటిషన్లపై బుధవారం హైకోర్టులో వాదనలు జరిగాయి. వారితోపాటు ఐఏఎస్ స్మితా సభర్వాల్, మాజీ ఐఏఎస్ ఎస్.కె.జోషి వేసిన పిటిషన్లను చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ నేతృత్వంలోని డివిజన్ బెంచ్ విచారించింది. కేసీఆర్ తరఫు సీనియర్ న్యాయవాది దామా శేషాద్రినాయుడు వాదిస్తూ... కమిషన్ ప్రక్రియ చట్టబద్ధంగా లేదన్నారు. కేసీఆర్ కీర్తిప్రతిష్టలను దెబ్బతీసేలా కుట్ర జరిగిందన్నారు. కమిషన్ రిపోర్టు అసెంబ్లీలో పెట్టకముందే మీడియాలో వచ్చిందని, ప్రభుత్వంలో ఉన్న వారే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పెట్టారని, పబ్లిక్ డొమైన్‌లో కూడా పెట్టేశారని చెప్పారు.

హరీష్ తరఫు న్యాయవాది వాదిస్తూ... ప్రాజెక్టు నిర్మాణం క్యాబినెట్ ఆమోదం మేరకే జరిగిందన్నారు. మేడిగడ్డ వద్ద 2023 వరదలు వచ్చి ఒక పిల్లర్ బీటలు వారిందన్నారు. కేంద్ర డ్యాం సేఫ్టీ అథారిటీ రిపోర్టు ఇచ్చిందని చెప్పారు. దీనిపై జస్టిస్ ఘోష్ కమిషన్ విచారణ తీరు చట్టబద్ధంగా లేదన్నారు. పిటిషనర్లపై ఆరోపణలు చేసిన వాళ్లను విచారణ చేసేందుకు, ఆ ఆరోపణలపై వివరణ ఇచ్చేందుకు వీలుగా సెక్షన్ 8బి, 8సి ప్రకారం నోటీసులు ఇవ్వలేదన్నారు. కమిషన్ నివేదిక ఆధారంగా సీబీఐ దర్యాప్తునకు ప్రభుత్వం ఆదేశించడం చెల్లదని చెప్పారు. విచారణను ఈ నెల 27కి వాయిదా వేసిన న్యాయస్థానం.. అప్పటి వరకు కమిషన్ నివేదిక ఆధారంగా పిటిషనర్లపై చర్యలు తీసుకోరాదన్న గత మధ్యంతర ఉత్తర్వులను పొడిగిస్తున్నట్టు ప్రకటించింది.

హైడ్రాకు రూ.లక్ష జరిమానా ప్రయివేటు స్థలంలో ఫెన్సింగ్ ఏర్పాటు చేసిన ఫలితం

ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ ప్రయివేటు వ్యక్తులకు చెందిన స్థలంలో ఫెన్సింగ్ ఏర్పాటు చేసిన హైడ్రాకు హైకోర్టు రూ.లక్ష జరిమానా విధించింది. ఈ మొత్తాన్ని పిటిషనర్లకు చెల్లించాలంది. వెంటనే పెన్సింగ్‌ను తొలగించాలని ఆదేశించింది. గడువు తీసుకుంటే రోజుకు లక్ష రూపాయలు చొప్పున పిటిషనర్‌కు చెల్లించాలంది. ఆధారాలు లేకుండా ప్రభుత్వ స్థలమని చెప్పి ఫెన్సింగ్ ఏర్పాటు చెల్లదని మరోసారి తేల్చి చెప్పింది. రంగారెడ్డి జిల్లా ఉప్పల్ మండలం మల్లాపూర్‌లోని ఒక సర్వే నెంబర్‌లో ఉన్న బాబానగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ లేఔట్‌లోని రెండు ప్లాట్‌లకు ఫెన్సింగ్ వేయడాన్ని సవాల్ చేసిన కేసులో జస్టిస్ శ్రవణ్ కుమార్ అడ్వొకేట్ కమిషన్ ద్వారా క్షేత్రస్థాయి నివేదిక తెప్పించుకుని పైవిధంగా ఉత్తర్వులు జారీ చేశారు.

చర్యలు ఎందుకు తీసుకోలేదో చెప్పండి : ధర్మసాగర్ చెరువు ఆక్రమణలపై ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

నిర్మల్ జిల్లా ధర్మసాగర్ చెరువులో ఎఫ్‌టీఎల్ ప్రాంతంలో జరిగిన నిర్మాణాలపై చర్యలు ఎందుకు తీసుకోలేదో తెలియజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ధర్మసాగర్‌లోని ఎఫ్‌టీఎల్ పరిధిలో ప్రయివేటు నిర్మాణాలు వెలిశాయని, ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రాలు సమర్పించినప్పటికీ స్పందన లేకపోవడంతో నిర్మల్‌కు చెందిన ఎన్.శ్రావణ్ ప్రజా ప్రయోజన వ్యాజ్యం(పిల్) దాఖలు చేశారు. దీనిని సీజే బెంచ్ విచారించి.. ఆక్రమణల తొలగింపుపై ప్రభుత్వం తీసుకున్న చర్యల వివరాలు సమర్పించాలని నోటీసులు జారీ చేసింది. విచారణను వాయిదా

# ఇంటర్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలి: కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్: జిల్లాలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను అత్యంత పకడ్బందీగా, ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. బుధవారం నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో, జిల్లా కేంద్రంలోని తెలంగాణ బాలికల సాంఘిక సంక్షేమ నివాస జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలల్లోని పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా మొదటి రోజు పరీక్షకు మొత్తం 9,396 మంది విద్యార్థులకు గాను, 8,839 మంది హాజరయ్యారని, 557 మంది గైర్హాజరయ్యారని వెల్లడించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన కనీస వసతులు కల్పించాలన్నారు. తాగునీరు, వెలుతురు, విద్యార్థులు కూర్చోవడానికి సరైన బెంచీలు ఉన్నాయా లేదా అని స్వయంగా పరిశీలించారు. అత్యవసర సేవల కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను తనిఖీ చేసి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద నిబంధనల అమలులో ఎటువంటి రాజీ పడకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే లోపలికి అనుమతించాలన్నారు . అనధికార వ్యక్తులు కేంద్రం పరిసరాల్లోకి రాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షా గదుల్లో సిసి కెమెరాల పనితీరును పరిశీలించిన ఆయన, నిరంతరం రికార్డింగ్ జరిగేలా చూడాలన్నారు. సమయపాలన విషయంలో విద్యార్థులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, పరీక్షా కేంద్రాల వద్ద



పటిష్ట పోలీస్ బందోబస్తు కొనసాగించాలని ఎస్పీకి సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమలో ఐటిడిఏ పీఓ యువరాజ్ మర్మాట్, శిక్షణ ఐపీఎస్ రాహుల్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గణేష్ జాదవ్, చీఫ్ సూపరింటెండెంట్లు, ఇతర విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# బ్యాంకింగ్ లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్, పిఐసి చైర్మన్ రాజర్షిషా



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా



హాజరైన డిసిసి బి బ్యాంకు అధికారులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి బ్యాంకింగ్ లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్, పిఐసి చైర్మన్ రాజర్షిషా అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని డిసిసిబి బ్యాంక్ సమావేశ మందిరంలో ఆయన అధ్యక్షతన ఉమ్మడి జిల్లా బ్యాంక్ మేనేజర్లు, నోడల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగింపునకు వస్తున్న తరుణంలో బ్యాంక్ కార్యకలాపాలను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మార్చి నెలాఖరు నాటికి నిర్దేశించుకున్న అన్ని బ్యాంకింగ్ లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా మొండి బకాయిల (ఛీూా) వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, అలాగే డిపాజిట్ల సేకరణను భారీగా పెంచాలని సూచించారు. ఉమ్మడి జిల్లాలోని మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల పరిధిలోని బ్యాంక్ మేనేజర్లు తమకు కేటాయించిన లక్ష్యాలను సాధించడంలో చొరవ చూపాలని కోరారు. ఈ సమావేశంలో సీఈఓ సిహెచ్. రవి, జనరల్ మేనేజర్ సూర్యప్రకాష్, డిఆర్ఓ వై.ఎస్.డి సింహాచలం, డీజీఎంలు, ఏజీఎంలు మరియు ఉమ్మడి జిల్లాలోని వివిధ శాఖల మేనేజర్లు, నోడల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 'లెర్న్ స్మార్ట్ విత్ ఎఐ' కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా





సమావేశంలో మాట్లాడుతున్న ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందిస్తూ, వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలనే లక్ష్యంతో కృత్రిమ మేధ (ఎఐ) ఆధారిత విద్యాబోధన కార్యక్రమాన్ని ప్రారంభించామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. బుధవారం భుక్తాపూర్‌లోని ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాలలో టి టి డి ఏ ఉట్నూర్ సహకారంతో ధ్యేయ లెర్నింగ్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'లెర్న్ స్మార్ట్ విత్ ఎఐ' కార్యక్రమాన్ని ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్‌తో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు ఎఐ టూల్స్‌పై అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్తులో పోటీ పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుందని అన్నారు. ప్రస్తుతం 8వ తరగతి విద్యార్థుల కోసం ఇంగ్లీష్, మ్యాథ్స్ సబ్జెక్టుల్లో హైబ్రిడ్ లెర్నింగ్ మోడల్‌ను అమలు చేస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం పెరగడంతో పాటు సబ్జెక్టులపై పట్టు బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తొలి విడతగా ఐటీడీఏ పరిధిలోని 2 పాఠశాలలు, విద్యాశాఖ పరిధిలోని 8 పాఠశాలలు కలిపి మొత్తం 10 పాఠశాలల్లోని 600 మంది విద్యార్థులకు ఈ శిక్షణ అందించనున్నట్లు వివరించారు.ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్ మాట్లాడుతూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను ప్రభుత్వ పాఠశాలల విద్యా వ్యవస్థకు అనుసంధానం చేస్తూ, చాట్ జిపి టి, గూగుల్ జెమినీ వంటి ఆధునిక ఎఐ టూల్స్‌ను విద్యార్థుల పాఠ్యాంశాలకు అనుగుణంగా బోధించనున్నట్లు తెలిపారు. ఎనిమిది నెలలపాటు కొనసాగే ఈ కార్యక్రమంలో రిపోర్ట్ కార్డులు, అసెస్‌మెంట్ల ద్వారా విద్యార్థుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తామని



హాజరైన విద్యార్థిని విద్యార్థులు

చెప్పారు. కార్యక్రమంలో భాగంగా 'లెర్న్ స్మార్ట్ విత్ ఎఐ' పోస్టర్‌ను ఆవిష్కరించి, అనంతరం కంప్యూటర్ ఎఐ ల్యాబ్‌ను కలెక్టర్, పీవో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ రవీందర్, డివైఎస్ఓ శ్రీనివాస్, ఏటిడిఓ నిహారిక, సెక్టోరల్ అధికారులు లక్ష్మణ్, అజయ్, దేయా సంస్థ సీఈఓ ప్రణవి, ప్రధానోపాధ్యాయులు స్వర్ణలత, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కోకో పిట్ యూనిట్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



పూజ చేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనుష

అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి : మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని మూడవ వార్డు బెల్లూరు కాలనీలో వినాయక ఎస్‌హెచ్‌జి మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కోకో పిట్ యూనిట్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ అనూషతో కలిసి ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళా శక్తి కింద ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకుని మహిళలు స్వయం ఉపాధి దిశగా ముందుకు రావాలని సూచించారు. రూ.3 లక్షల వ్యయంతో వినాయక స్వయం సహాయక సంఘానికి చెందిన 10 మంది సభ్యులతో ఈ కోకో పిట్ యూనిట్‌ను స్థాపించి ఉపాధి కల్పించడం జరిగిందన్నారు.

కోకోపిట్ యంత్రంలో కొబ్బరి బోండాలను వేయడం ద్వారా అవి పీచుగా మారుతాయని, ఆ పీచును విగ్రహాల తయారీకి, నర్సరీలలో మొక్కల పెంపకానికి, భూమిలో ఎరువుగా వినియోగించడానికి ఉపయోగించవచ్చని వివరించారు. ఈ యూనిట్ ద్వారా పర్యావరణ హిత ఉత్పత్తులు తయారవడంతో పాటు మహిళలకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని తెలిపారు.

మున్సిపల్ చైర్‌పర్సన్ అనూష మాట్లాడుతూ, ప్లాస్టిక్ నియంత్రణకు, పర్యావరణ పరిరక్షణకు ఈ యూనిట్ ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, మున్సిపల్ కమిషనర్ రాజు, మెప్మా పీడీ రాజు, మెప్మా డిఎంసి శ్రీనివాస్, టీఎంసి భాగ్యలక్ష్మి, వార్డు కౌన్సిలర్లు సరిత, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# భైంసాలో బుధవారం

## ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

## ప్రతీ ఫిర్యాదు పై తక్షణ స్పందన

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం







అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్, బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 6 మంది అర్జిదారుల ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు. ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

కుటుంబ వివాదాల పరిష్కారంలో 'షీ టీం' పాత్ర:

ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా, భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ గారు చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష:

ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి, ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.

# మారుతున్న సాంకేతికకు అనుగుణంగా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



సమావేశంలో మాట్లాడుతున్న ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా






అదిలాబాద్ జిల్లా కలెక్టర్ ఐ టి డి ఏ పిఓ కు స్వాగతం పలుకుతున్న విద్యార్థులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు కృత్రిమ మేధ (ఎఐ) ఆధారిత విద్యాబోధన చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. బుధవారం తలమడుగు మండలం భరంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ సహకారంతో ధ్యేయ లెర్నింగ్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'లెర్న్ స్మార్ట్ విత్ ఎఐ' కార్యక్రమాన్ని ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్‌తో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు ఎఐ టూల్స్‌పై అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్తులో పోటీ పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుందని అన్నారు. ప్రస్తుతం 8వ తరగతి విద్యార్థుల కోసం ఇంగ్లీష్, మ్యాథ్స్ సబ్జెక్టుల్లో హైబ్రిడ్ లెర్నింగ్ మోడల్‌ను అమలు చేస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం పెరగడంతో పాటు సబ్జెక్టులపై పట్టు బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తొలి విడతగా ఐటీడీఏ పరిధిలోని 2 పాఠశాలలు, విద్యాశాఖ పరిధిలోని 8 పాఠశాలలు కలిపి మొత్తం 10 పాఠశాలల్లోని 600 మంది విద్యార్థులకు ఈ శిక్షణ అందించనున్నట్లు వివరించారు. ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్ మాట్లాడుతూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను ప్రభుత్వ పాఠశాలల విద్యా వ్యవస్థకు అనుసంధానం చేస్తూ, చాట్ జిపి టి, గూగుల్ జెమినీ వంటి ఆధునిక ఎఐ టూల్స్‌ను విద్యార్థుల పాఠ్యాంశాలకు అనుగుణంగా బోధించనున్నట్లు తెలిపారు. ఎనిమిది నెలలపాటు కొనసాగే ఈ కార్యక్రమంలో రిపోర్ట్ కార్డులు, అసెస్‌మెంట్ల ద్వారా విద్యార్థుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తామని చెప్పారు. అంతకుముందు 'లెర్న్ స్మార్ట్ విత్ ఎఐ' పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కంప్యూటర్ ఎఐ ల్యాబ్‌ను కలెక్టర్, పీవో ప్రారంభించి, ఏఈ బోధన తీరును పర్యవేక్షించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దేయా సంస్థ సిఈఓ ప్రణవి, తహసీల్దార్ రాజ్ మోహన్, ఎంపిడిఓ శంకర్, సర్పంచ్ దేవన్న, సెక్టోరల్ అధికారులు ప్రత్యూష, లక్ష్మణ్, అజయ్, , ఇతర అధికారులు, విద్యార్థులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# బేబీ మౌనిక మృతికి కారణమైన దుండగులను వెంటనే శిక్షించాలి

మిరుదొడ్డి :అమృత్ తెలంగాణ: నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామ జాతరలో టిక్కెట్ లేదు అనే కారణంగా ఆలయంలోకి ప్రవేశించిన బీసీ చాకలి కుటుంబానికి చెందిన కుటుంబాన్ని గ్రామ సర్పంచ్, రెడ్లు అత్యంత పాశవికంగా మహిళలపై దాడి చేసి,రెండు నెలల పసికందు బేబీ మౌనికను కాళ్ళతో తొక్కి చంపిన సంఘటన మానవ సమాజానికే సిగ్గు చేయటం ధర్మసమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ర్యాగట్ల చందు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సంఘటనలో నిందితులుగా ఉన్న తుకారాం రెడ్డి,సతీష్ రెడ్డి,మాధవ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,మధుసూధన్ రెడ్డి,అరెస్ట్ చేసి చట్ట పరంగా శిక్షించాలనీ డిమాండ్ చేశారు.పరారీలో ఉన్న నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కోర్టు ముందు హాజరు పరిచి వారికి తగిన శిక్ష పడేలా చూడాలనీ అన్నారు. అగ్రకుల దురహంకార ఆధిపత్యంతో జరిగిన ఈ దాడిని ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా మరోసారి ఇలాంటి సమస్యలు పురవృతం



కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే బాధ్యత తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే ఇలాంటి ఘటన జరగడం దీనిని సీరియస్ గా తీసుకోలేకపోవడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి నిందితులకు శిక్ష పడేలా చేయాలని అన్నారు. లేకపోతే ధర్మసమాజ్ పార్టీ మరియు బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతాం తెలిపారు.

# ఇప్పుడిప్పుడే అర్థం చేసుకుంటున్న భారత ప్రజలు

## అందరూ ఏకమై అసలు కథ చెబుతున్నారు

నిర్మల్ జిల్లా ఫిబ్రవరి 25 అమృత్ తెలంగాణ అబద్దాలని ప్రచారం చేస్తూ, చరిత్రని వక్రీకరిస్తూ ఏళ్లకుఏళ్లుగా వీధుల్లో పడి విషం చిమ్మిన కాషాయమూకకి ఇప్పుడు గడ్డుకాలం మొదలైంది. కుల, మతాల పేరుతో దేశ సౌభ్రాతృత్వాన్ని, సామరస్యాన్ని చెడగొట్టాలని చూసిన ప్రతి చోటా జనం తిరగబడుతున్నారు. తాజాగా కేరళలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ వెండితెర సాక్షిగా మూక విద్వేష ప్రచారం చేపట్టింది. ఆ వికృత చేష్టలకి కేరళ యువత ఇప్పుడు గట్టిగా సమాధానం చెబుతోంది. 'బీఫ్ తినమని ఒక వర్గం మరో వర్గాన్ని బలవంతంగా ప్రేరేపిస్తోంది' అని అర్థం వచ్చేలా రెండు మతాలని రెచ్చగొట్టాలని పన్నిన ఈ పన్నాగాన్ని సోషల్ మీడియా వేదికగా 'జెన్‌జీ'లు తిప్పికొడుతున్నారు. ఇదీ 'కేరళ రియల్ స్టోరీ' అంటూ తమ వాణిని బలంగా వినిపిస్తున్నారు.

మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే ఎన్నో వాస్తవ కథలతో ఇన్‌స్టా, ఫేస్ బుక్ నిండా ఇప్పుడు 'కేరళ రియల్ స్టోరీ' నిండిపోయింది. 'ఇండియా యూత్' పేరుతో ఫేస్‌బుక్‌లో ఓ యువ బృందం ఒక వీడియో చేసింది. అందులో 'కేరళ ప్రజలకి పరోటా -- బీఫ్ ఇష్టమైన వంటకం. కేరళలోని ఏ మాంసాహార హోటల్లో అయినా ఇది సాధారణంగా లభించే డిష్. ఇక్కడున్న హిందువులతో పాటు అన్ని వర్గాల వారు దీన్ని తింటారు. ఇది కూడా తెలియకుండా మీరు ఎలా ఉన్నారు? ఒకసారి కేరళకి రండి. ఆ వంటకం ఎంతో ఇష్టంగా తింటున్న వాళ్లని చూడండి. మీరు చూపించిన సన్నివేశం కేరళ రియల్ స్టోరీ కాదు. అది బిజెపి ఫుడ్ స్టోరీ' అంటూ ఓ మహిళ మాట్లాడుతూ చివరిలో బీఫ్ తింటున్నట్లు కనిపిస్తోంది.

మరో వీడియోలో ఒక చేతిలో బీఫ్ -- పరోటా ఉన్న ప్లేటు, మరోచేతిలో సెల్‌ఫోన్ పట్టుకున్న ఓ మహిళ ఎంతో ఇష్టంగా ఆ ఫుడ్ తీసుకుంటూ ఇలా మాట్లాడింది. 'ఇది నాకు ఎంతో ఇష్టమైన వంటకం. నాకే కాదు. కేరళలో ఎంతోమందికి ఇది ఇష్టం. ఇది ఎవరూ ఎవరికీ బలవంతంగా నోరు తెరిపించి మరీ పెట్టరు. ఎందుకంటే ఇప్పటికే ఇక్కడ ఎంతోమంది దీన్ని ప్రేమిస్తారు. నా పేరు మనీషా రాధాకృష్ణ. హిందూ మహిళ అయిన నేను క్రిస్టియన్ వ్యక్తిని పెళ్లాడాను. మాకు ఇద్దరు పిల్లలు. ఒకరి మతాలని ఒకరు గౌరవించుకుంటూ మేం చాలా సంతోషంగా ఉన్నాం. మా పిల్లలు రెండు మతాలని ఆచరిస్తారు. మాలాగే ఇక్కడ ఎంతోమంది జంటలు ఉన్నారు. ఇదే మా 'కేరళ నిజమైన కథ' అని మనీషా విడుదల చేసిన వీడియోను వేలాదిమంది ఇష్టపడ్డారు. మరికొందరైతే..

'ఆవు పేడ, మూత్రం తాగే మూకకి, బీఫ్ వంటకం దేన్ని నుండి తయారుచేస్తారో కూడా తెలియదు. ఉత్తరప్రదేశ్‌లో ఆవులు ప్లాస్టిక్ చెత్త తిని చనిపోతుంటే కేరళలో ఆవులు ఎంతో గౌరవంగా జీవిస్తున్నాయి. ఇక్కడి ప్రజలు వాటికి ఏ హానీ కలగకుండా చూసుకుంటారు. ఆ విషయం ఈ సంఘీ మూకకి ఒకపట్టాన అర్థం కాదు' అంటూ సమాధానాలు కూడా ఇచ్చారు.

బీఫ్ తినడాన్ని చాలా సీరియస్ ఇష్యూగా ఎంతో కాంట్రవర్సీ చేయాలని చూసిన మూకకి హిందూ-ముస్లిం యువత ఏకమై చుక్కలు చూపిస్తున్నారు. ముఖ్యంగా మహిళల సోషల్ మీడియా ఖాతాల నుండి ఈ వీడియోలు విడుదలవుతున్నాయి.

మేధావులు, పాలకులకి తోటు కేరళ ప్రజలు తమ ఆహారపు అలవాట్లని, తమ ప్రజల మధ్య నెలకొన్న మతసామరస్యాన్ని ప్రపంచానికి అర్థమయ్యేలా చెబుతున్నారు. కేరళ సమాజం ఈ విషయంపై ఇంతలా స్పందించడానికి గల కారణాన్ని ఇంకాస్త లోతుగా అర్థం చేసుకుందాం.

సామరస్య చిహ్నాలకి కేరళ నెలవు

తిరువనంతపురం శివారులోని వెంజరమూడు వద్ద మేలేకుట్టిమూడు శ్రీ చాముండేశ్వరి ఆలయం, పారయిల్ మసీదు ఒకే నేమ్ బోర్డుని కలిగి ఉంటాయి. మూడేళ్ల క్రితం ఈ ఆలయాన్ని పునరుద్ధరించారు. అప్పుడు ఆలయానికి దారితీసే రహదారి ప్రారంభంలో సైన్ బోర్డుని ఏర్పాటు చేయాలని అధికారులు భావించారు. అయితే ఆ ప్రాంతంలో అప్పటికే మసీదు ప్రవేశద్వారం నిర్మించి ఉంది. ఇక్కడే అసలైన కేరళ కథకి అద్దం పట్టే విషయం ఒకటి జరిగింది. మసీదు ప్రవేశద్వారంతో ఆలయ ప్రవేశద్వారాన్ని పంచుకునేందుకు మసీదు నిర్వాహకులు ముందుకొచ్చారు. ఇప్పుడు ఆ ప్రవేశ ద్వారం ఒక పక్క 'ఓం', మరోపక్క నక్షత్రం, చంద్రవంక చిహ్నాలతో కనిపిస్తోంది. ఈ ఒక్క చోటే కాదు, కాసరగోడ్‌లో కూడా ఆలయం, మసీదు ఉమ్మడి ప్రవేశద్వారాన్ని పంచుకున్నాయి.

కేరళ రాజధాని త్రివేండ్రమ్‌లో మసీదు, ఆలయం, చర్చి ఒకే దగ్గర కనిపిస్తాయి. ఆ ప్రార్థనాలయాలపై ముద్రించిన చిహ్నాలు కేరళ నిజమైన కథకి సాక్ష్యాలు. విభిన్న విశ్వాసాల మధ్య సామరస్యంగా నివసించే కేరళ ప్రజల ఐక్యతకి ప్రతిబింబాలు. రోడ్డుకి ఆనుకుని పక్కపక్కనే ఉన్న ఈ నిర్మాణాలు కేరళ సమకాలీన సంస్కృతికి తార్కాణం.

మతసామరస్యానికి ప్రతీకగా ఇంతటి చరిత్ర కలిగిన కేరళ సమాజాన్ని విచ్ఛిన్నం చేయాలని, ఆ ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని పెద్ద కసరత్తు చేసి మరీ మూక స్క్రిప్ట్ తయారు చేసింది. అయితే సాధారణ పౌరులు, మహిళలు ఎటువంటి స్క్రిప్ట్ లేకుండా మభ్యపెట్టలేని, మరుగుపరచలేని కేరళ సహజీవన నీతిని ఆన్‌లైన్ వేదికగా నిర్భయంగా ప్రదర్శిస్తున్నారు. భారతదేశ నిజమైన వారసులైన వారందరినీ మనసారా అభినందిద్దాం.

మసీదులో 'ఓం నమశ్శివాయ' భజనలు

ప్రేమికుల దినోత్సవం రోజున కేరళ కొట్టాయంలో జరిగిన ఒక సంఘటన గురించి కూడా ఇప్పుడు అందరూ తప్పక తెలుసుకోవాలి. ఫిబ్రవరి 13, 2026న కుమారనెల్లూరులోని మక్కా మసీదు మదర్సా హాలులో ఒక అసాధారణ దృశ్యం కనిపించింది. అక్కడ ధూపం, దీపాలు మండుతున్నాయి. భజనలు చేస్తున్నారు. శంఖం, కొమ్ము బూర అదేపనిగా మోగుతోంది. గది అంతా 'ఓం నమశ్శివాయ' మంత్రోచ్చారణతో నిండిపోయింది. ఇవన్నీ హిందూ మహిళ అయిన 62 ఏళ్ల వృద్ధురాలు అంతిమసంస్కారాల్లో భాగంగా అక్కడ నిర్వహించారు. ఆ క్షణంలో ఆ చోటు అంతా లోపలా బయట ఉన్న వాళ్లంతా 'రామ రామ' అని బిగ్గరగా అరిచారు.

పేదరాలైన ఆ హిందూ మహిళ ఓ ఇరుకైన ఇంట్లో నివసించేది. శవపేటిక కూడా ఆ ఇంటి ముందుకు వెళ్లలేని పరిస్థితిలో పొరుగునే ఉన్న మసీదు కమిటీ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. 'మీకు అవసరమైనంత కాలం మా మదర్సా హాల్‌ని ఉపయోగించుకోండి. అవసరమైన సౌకర్యాలని అందిస్తామ'ని చెప్పారు. 'మతం, కులం కంటే ముందు ఇతరులకి మంచి చేయడం మన విధి' అంటూ ఆ వృద్ధురాలి చివరిచూపుని చూసేందుకు వచ్చిన హిందూ వ్యక్తులందరికీ మసీదు అధికారులు సదుపాయాలు చేశారు. సాయంత్రం ఆ వృద్ధురాలి దహన సంస్కారాలు పూర్తయిన తరువాత ఆమె కుటుంబసభ్యులు మసీదు నిర్వాహకులకి కృతజ్ఞతలు చెబుతూ అక్కడి నుండి బయటకివెళ్లారు. అలా వెళ్తున్న వారందరి కళ్లల్లో నీళ్లు కనిపించాయి. అవి కృతజ్ఞతకి, ఆప్యాయతకి సాక్ష్యంగా నిలిచిన 'కేరళ నిజమైన కథ'కి సజీవ రూపాలు.



కేవిల్ రాములు అమృత్ తెలంగాణ తెలుగు దినపత్రిక నిజాంబాద్ మరియు నిర్మల్ బ్యూరో ఇంచార్జ్

# చిన్నారిని కాళ్లతో తన్ని చంపిన అగ్రవర్ణ పెత్తందారులను అరెస్ట్ చేయాలి



ఆలేర్ రూరల్ :అమృత్ తెలంగాణ: నాగర్ కర్నూల్ జిల్లాలో కుమ్మెర మల్లన్న జాతరలో దళిత, రజక కుటుంబ వ్యక్తులను కులం పేరుతో దూషించి, తీవ్రంగా కొట్టి హింసించి, రెండు నెలల పసికూనను కాళ్ళతో తన్ని చంపిన అగ్రవర్ణ పెత్తందారీ దుర్మార్గులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రోజున ఆలేరు పట్టణ కేంద్రంలో కులదురహంకర దిష్టిబొమ్మను దగ్దం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ.. కుమ్మరెలో జరిగిన మల్లన్న జాతర లో దైవదర్శనానికి వచ్చిన రజక కుటుంబానికి చెందిన గణేష్ మౌనిక దంపతులను ఆ గ్రామ సర్పంచ్ తుకారాం రెడ్డి, ఆయన అనుచరులు శ్రీనివాసరెడ్డి ఇతరులు అడ్డుకొని ఘర్షణకు దిగి గణేష్ పై దాడి చేసి దండం పెట్టినా వినకుండా రెండు నెలల చిన్న పాపను కాళ్లతో తన్ని శిశువుని హత్య చేసిన దుండగులపై నేటికీ హత్యానేరం కేసు నమోదు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. కేవలం బిఎన్ఎస్ 194 సెక్షన్ నమోదు చేయడం అంటే అనుమానాస్పద మృతిగా,ఆత్మహత్యగా కేసు నమోదు చేసి చేతులు దులుపుకోవడం హంతకులను కాపాడటమేనన్నారు.కు లదురహంకర హత్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని లేని పక్షంలో సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) జిల్లా కమిటి సభ్యులు ఎం ఏ ఇక్బాల్, మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, సీనియర్ నాయకులు మొరిగాడి చంద్రశేఖర్,నాయకులు మొరిగాడి రమేష్,నల్లమాస తులసయ్య,వడ్డేమాన్ బాలరాజు గణగాని మల్లేష్, కాసుల నరేష్, భాస్కర్, ఐలయ్య, అశోక్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# 10లో వందశాతం ఫలితాలు సాధించాలి: కలెక్టర్



నల్లగొండ :అమృత్ తెలంగాణ: ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్ష ఫలితాలలో జిల్లా విద్యార్థులు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. ఇందుకు కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణతను పొందాలన్నారు. బుధవారం ఆయన జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ హాస్టల్లలో ఉంటూ పదవ తరగతి పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులకు ఉద్దేశించి జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో ఏర్పాటుచేసిన ఓరియంటేషన్, కౌన్సిలింగ్ కార్యక్రమానికి హాజరయ్యారు.

విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఎలా చదివామన్నది ముఖ్యం కాదని ,పరీక్ష ఎంత బాగా రాశామన్నది ముఖ్యమని అన్నారు. పరీక్షల సందర్భంగా విద్యార్థులు ఎలాంటి ఆందోళన పడవద్దని ,ప్రశాంతంగా పరీక్షలు రాయాలని, ఏవైనా సందేహాలు తలెత్తితే టీచర్ల ద్వారా ముందే నివృత్తి చేసుకోవాలని, ప్రశ్నించినప్పుడే లాభం కలుగుతుందని ,ఈ సూత్రాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గత సంవత్సరం జిల్లాలో ఎస్ సి హాస్టల్లలో ఉంటూ పదవ తరగతి చదివిన విద్యార్థుల ఉత్తీర్ణత 93% శాతం ఉండగా.. ఈ సంవత్సరం నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు.

ప్రతి సబ్జెక్టు, ప్రతి లెసన్ బాగా చదవడమే కాకుండా, రివిజన్ చేయాలని ఇందుకు పరీక్షలు బాగా రాయాలని విద్యార్థులకు సూచించారు. పదవ తరగతి జీవితానికి టర్నింగ్ పాయింట్ అని, భవిష్యత్తు మొత్తం దీనిపైనే ఆధారపడి ఉ ంటుందని, భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివేందుకు, ఉ ద్యోగాలు సాధించేందుకు, అలాగే బ్యాంకు ద్వారా పొందే రుణాలు పొందేందుకు పదవ తరగతి మార్కులను ప్రమాణికంగా తీసుకోవడం జరుగుతుందని, అందువల్ల బాగా చదివి మంచి మార్కులు పొందాలన్నారు. కాగా సాంఘిక సంక్షేమ హాస్టల్లో ఉంటూ పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు

ఈ సంవత్సరం జిల్లాలో 726 మంది హాజరవుతున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి శశికళ తెలిపారు. ఎస్ సి సంక్షేమ హాస్టళ్ల సంక్షేమ అధికారులు, ట్యూటర్స్ తదితరులు ఉన్నారు.

# "అరైవ్ అలైవ్ -- 2026" కార్యక్రమంలో భాగంగా భైంసా పట్టణంలో ప్రమాద హెచ్చరిక బోర్డు ఏర్పాటు

### అప్రమత్తంగా డ్రైవ్ చేయడం ద్వారా ప్రమాదాలను నివారించ వచ్చు : జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్




అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టిన "అరైవ్ అలైవ్ -- 2026" కార్యక్రమంలో భాగంగా ఈరోజు భైంసా పట్టణంలోని బస్‌డిపో సమీపంలో ఉన్న గడ్డేన వాగు వంతెనపై ప్రమాద హెచ్చరిక బోర్డును పోలీసు శాఖ ఏర్పాటు చేసింది.




ఈ సందర్భంగా లిజిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల మాట్లాడుతూ...

కొన్ని రోజుల క్రితం ఇదే వంతెనపై ప్రమాదం జరిగి నలుగురు మృతి చెందడం జరిగింది. ఈ ప్రమాద ఘటనను దృష్టిలో ఉంచుకొని, ఇకపై ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. కావున వాహనదారులు ఈ వంతెన ప్రాంతంలో వేగాన్ని తగ్గించాలని,ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని,అప్రమత్తంగా డ్రైవింగ్ చేయడం ద్వారా ప్రమాదాలను నివారించ వచ్చని తెలిపారు.

# విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలి



ఆలేరు .అమృత్ తెలంగాణ: భయాందోళనలో చెందకుండా, ఇంటర్మీడియట్ విద్యార్థులు , సకాలంలో హాజరై పరీక్షలు రాయాలని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. ఆలేరు పట్టణంలో బుధవారం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జరుగుతున్న ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్ష నిర్వహణను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సందర్శించి, ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు.విద్యార్థులు భయందోళన చెందకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష వ్రాయలన్నారు. విద్యార్థులు పరీక్షకు ఎంతమంది హాజరయ్యారని సంబంధిత అధికారిని అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు, తాగునీటి వసతి, మెడికల్ సిబ్బంది యొక్క పనితీరును పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా నిర్వహించి, పరీక్ష పూర్తయిన వెంటనే జవాబు పత్రాలను పోలీస్ బందోబస్తు మధ్య నిర్దేశిత ప్రాంతాలకు తరలించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలి: ఎస్పీ



కుభీర్ : అమృత్ తెలంగాణ:రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నమని జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల అన్నారు. బుధవారం మండల కేంద్రమైన కుబీర్ స్థానిక పోలీస్ స్టేషన్ లో 'అలైవ్ అరైవ్' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతీ వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని పిలుపునిచ్చారు. అజాగ్రత్త వల్ల జరిగే ప్రమాదాలు తమ కుటుంబాలు రోడ్డున పడేస్తాయని, ప్రతి ఒక్కరూ క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవడమే పోలీసు లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. అనంతరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సుమారు 30 మంది వాహనదారులకు ఉచితంగా హెల్మెట్లన భైంసా ఏఎస్పి రాజేష్ మీనా, తో కలిసి పంపిణీ చేశారు.

పోలీసుల అవగాహనతో ఒక్క ప్రాణం నిలబడ్డ సంతోషమే

నిర్మల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత కార్యక్రమాల వల్ల ఏ ఒక్క ప్రాణం నిలబడ్డ పోలీసులు సంతోష పడతామన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుండి చెపకట్టిన బైక్ ర్యాలీని మండల నాయకులతో కలసి ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ను దారించలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదలకు గురికావద్దన్నారు. రోడ్డు ప్రమాదలకు నివారణ కు అవగహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.అనంతరం ఇటీవల నూతనంగా ఎన్నుకున్న ఆయా గ్రామాల సర్పంచులు జిల్లా ఎస్పీ తో పాటు పోలీస్ సిబ్బందికి శలవా పూల మాలతో ఘనంగా సన్మాంచారు. గ్రామాలల్లో ఎలాంటి అవంచానియా సంఘటనలు జరగకుండా గస్తీ నిర్వహించేలా చూడలనీ ఎస్పీ కి తెలపరు. ఈ కార్యక్రమంలో బైంసా రూరల్ సి ఐ ప్రవీణ్ కుమార్, కుభీర్ ఎస్ ఐ కృష్ణ రెడ్డి,తనూర్,బైంసా, కుంటాల,ఎస్ ఐలు పోలీస్ సిబ్బంది, ఆయా గ్రామాల తదితరులు ఉన్నారు.

# చిన్నారి హత్యపై సీపీఐ(ఎం) ఆగ్రహం



ఇబ్రహీంపట్నం :అమృత్ తెలంగాణ: నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెరలో చిన్నారి హత్య ఘటనపై సీపీఐ(ఎం) కన్నెరజేసింది. ఆ పార్టీ శ్రేణులు ఇబ్రహీంపట్నంలోని నాగార్జున సాగర్ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. చిన్నారి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్ మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్ జిల్లా, కుమ్మెర గ్రామంలో పసి బిడ్డను అత్యంత క్రూరంగా కాలితో తన్ని హత్య చేసిన అగ్రకుల దురహంకారులను కఠినంగా శిక్షించాలన్నారు. పసిబిడ్డను హత్య చేసిన వారిపై అత్యాచార నిరోధక చట్టంతో పాటు అత్య నేరం కింద కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలన్నారు. ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యం వల్లే కుమ్మెర మల్లన్న జాతరలో పసిపాప ప్రాణాలు కోల్పోయిందన్నారు. ఈ ఘటన జరిగిన ఐదు రోజులవుతున్న బాధితులకు న్యాయం చేయడంలో పోలీసులు, అధికారులు జాప్యం చేయడంపై మండిపడ్డారు. బాలిక హత్య కేసులో నిర్లక్ష్యం వ్యవహరించిన సీఐ, ఎస్సైపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించక పోవడం సరికాదన్నారు. సీఎం స్పందించాలని కోరారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్, మండల కార్యదర్శి సీహెచ్ బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యులు గోరెంకల నర్సింహా, డి.కిషన్, పి.జగన్, మున్సిపల్ కార్యదర్శి సీహెచ్ ఎల్లేష్, నాయకులు ఎ.వెంకటేష్, ముసిలయ్య, సీహెచ్.శంకర్, పురుషోత్తం, నర్సింహా, స్వప్న, యాదగిరి, సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక సదస్సుకు కుమ్మరిపల్లి ఉపాధ్యాయుడు



రాయికల్ :అమృత్ తెలంగాణ: జాతీయ వైజ్ఞానిక దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక సదస్సుకు మండలంలోని కుమ్మరి పల్లె ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కడకుంట్ల అభయ్ రాజ్ ఎంపికయ్యారు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించేందుకు రూపొందించిన ఆయన పరిశోధన పత్రం "సృజనాత్మక బోధన" రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ తెలిపారు. ఫిబ్రవరి 28న హైదరాబాద్ లోని రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థలో నిర్వహించనున్న సదస్సులో అభయ్ రాజ్ తన ప్రదర్శనను వివరించనున్నారు. ఈ సందర్భంగా అభయ్ రాజ్‌ను జిల్లా విద్యాధికారి రాము, మండల విద్యాధికారి రాఘవులు, పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవలక్ష్మి, గ్రామ సర్పంచ్ గుమ్మడి సంతోష్, ఉప సర్పంచ్ కొడిమ్యాల శేఖర్ తదితరులు అభినందించారు.

# పదేండ్లలో జరగని అభివృద్ధి రెండేండ్లలో చేశాం

హుస్నాబాద్ రూరల్ : అమృత్ తెలంగాణ: బీఆర్ఎస్ ప్రభుత్వం గత పది ఏళ్లలో చేసిన అభివృద్ధి పనుల కంటే రెండేళ్లలో చేసి చూపించిన నాయకుడు పొన్నం ప్రభాకర్ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు , మార్కెట్ వైస్ చైర్మన్ బంక చందు అన్నారు. బుధవారం హుస్నాబాద్ లో కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు హుస్నాబాద్ లో జరుగుతున్న అభివృద్ధిని ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. కొండపోచమ్మ, మల్లన్న సాగర్, రంగనాయక సాగర్ లాంటి ప్రాజెక్టులు కట్టుకొని రైతులకు నీళ్లు అందిస్తుంటే గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసి నీళ్లు ఎందుకు ఇయ్యలేదో బి ఆర్ ఎస్ నాయకులు చెప్పాలన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌరవెల్లి రిజర్వాయర్ పూర్తిచేసి నీళ్ళు అందిస్తానంటే అడ్డుకుంటుంది బి ఆర్ఎస్ నాయకులు కాదా అని ప్రశ్నించారు. మాటలు చెప్పడం కాదు అభివృద్ధి అంటే ఏందో కళ్ళకు కట్టినట్టు ఇవ్వాలా హుస్నాబాద్ ప్రాంత ప్రజలకు కనబడుతుందన్నారు. హుస్నాబాద్ బస్టాండ్ చూడండి అభివృద్ధి అంటే ఏందో కనబడుతుందన్నారు. హుస్నాబాద్ సర్కిల్ కూడలి, 250 పడకల ఆసుపత్రి, కొత్త పెల్లి నుండి హుస్నాబాద్ వరకు ఫోర్ లైన్ రోడ్డు పనులు, ఇంజనీరింగ్ కాలేజ్ , ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీ కరణ, బతుకమ్మ ఘాటును చూడండన్నారు. గ్రామాలలో పట్టణాలలో వారి సొంత ఇంటి కల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. అనవసర ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. ఈకార్యక్రమంలో హుస్నాబాద్ సర్పంచ్ ల పోరం అధ్యక్షులు పోలు సంపత్ ,మీర్జాపూర్ సర్పంచ్ వేల్పుల సంపత్, ఏఎంసి డైరెక్టర్ బాలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెన్నరాజు ,రమేష్ నాయక్ తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# 'వార్' బ్యూటీ హొయలు చూశారా!



తెలుగులో నాని హీరోగా నటించిన 'ఆహా కళ్యాణం' సినిమాలో హీరోయిన్‌గా నటించిన ముద్దుగుమ్మ వాణి కపూర్. తెలుగులో నాని హీరోగా నటించిన 'ఆహా కళ్యాణం' సినిమాలో హీరోయిన్‌గా నటించిన ముద్దుగుమ్మ వాణి కపూర్. సినిమా ఇండస్ట్రీలో తెరంగేట్రం చేసిన చాలా కాలం తర్వాత బ్రేక్ దక్కింది. 2013లో శుద్ధ దేశీ రొమాన్స్ సినిమాతో ఇండస్ట్రీలో నటిగా అడుగు పెట్టిన వాణి కపూర్ ఆ తర్వాత చేసిన ఆహా కళ్యాణం, బేఫికర్ సినిమాలు పెద్దగా ఆడకపోవడంతో దాదాపు అయిదు సంవత్సరాలు హిట్ కోసం వెయిట్ చేయాల్సి వచ్చింది. ఎప్పుడైతే ఈ అమ్మడికి హృతిక్ రోషన్ 'వార్' సినిమాలో నటించే అవకాశం దక్కిందో అప్పుడే ఈ అమ్మడి ఫేట్ మారిపోయింది. బాలీవుడ్‌లో వార్ సినిమా ఈమెకు బ్రేక్ ఇచ్చింది. ఆ సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. వార్ సినిమా తర్వాత వాణి కపూర్ బాలీవుడ్‌లో 2021లో బెల్ బాటమ్, చండీగఢ్ కరే ఆషికి సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలు సైతం వాణి కపూర్ క్రేజ్‌ను పెంచాయి. స్టార్ హీరోల సినిమాల్లో నటిస్తూ ఉండటంతో ఈ అమ్మడి క్రేజ్ పెరుగుతూ బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్స్ జాబితాలో చేరింది. ప్రస్తుతం ఈ అమ్మడు బాలీవుడ్ టాప్ స్టార్ హీరోయిన్‌గా కొనసాగుతున్న విషయం తెల్సిందే. ప్రస్తుతం ఈ అమ్మడి చేతిలో నాలుగు సినిమాలు ఉన్నాయి. ఈమె నటించిన రైడ్ 2 సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. ఆ సినిమా విజయంపై వాణి కపూర్ చాలా నమ్మకంగా కనిపిస్తుంది. సినిమాల్లో ఈ మధ్య కాలంలో చాలా బిజీ అయిన వాణి కపూర్ సోషల్ మీడియాలో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్‌ను సొంతం చేసుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ అమ్మడు దాదాపుగా 80 లక్షల ఫాలోవర్స్‌ను సొంతం చేసుకుంది. తన ఫాలోవర్స్‌ని ఎంటర్ టైన్ చేయడం కోసం వాణికపూర్ రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడంతో పాటు, రెగ్యులర్ సినిమా అప్‌డేట్స్, తన పర్సనల్ లైఫ్ కి సంబంధించిన ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి ఈమె తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఎప్పటిలాగే ఈసారి కూడా అందంతో ఆకట్టుకుంది. కలర్ఫుల్ ప్రోమో! లాంగ్ ఫ్రాక్‌లో సింపుల్ మేకోవర్‌తో, లూజ్ హెయిర్ స్టైల్‌తో సింప్లీ సూపర్ అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతటి అందగత్తెకు చాలా ఆలస్యంగా ఆఫర్లు వస్తున్నాయని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మరికొందరు వాణి కపూర్ వయసు పెరుగుతున్నా కొద్దీ మరింత అందంగా కనిపిస్తుందని అంటున్నారు. ప్రస్తుతం ఈమె నటిస్తున్న సినిమాల్లో రైడ్ 2 తో పాటు మరో రెండు లేదా మూడు సినిమాలు ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు

# సౌత్ డైరెక్టర్లకు సిగ్నల్ పంపిన 'సాహో' బ్యూటీ

సాహో చిత్రంలో శ్రద్ధా కపూర్, జాక్విలిన్ ఫెర్నాండెజ్, మదిరా భేడి లాంటి భామలు నటించిన సంగతి తెలిసిందే. సాహో చిత్రంలో శ్రద్ధా కపూర్, జాక్విలిన్ ఫెర్నాండెజ్, మదిరా భేడి లాంటి భామలు నటించిన సంగతి తెలిసిందే. వీళ్లతో పాటు పోలీస్ అధికారి పాత్రలో కనిపించింది ఈవ్ లిన్ శర్మ. వాజీ నగరంలో స్పెషల్ పోలీసాఫీసర్ వింగ్ లో పని చేసే హాటెస్ట్ పోలీస్ అధికారిగా .. నీల్ నితిన్ కొలీగ్ గా కనిపించింది శర్మ గాళ్. అయితే సిన్సియర్ పోలీస్ అధికారిణిగా యూనిఫాంలో కనిపించిన ఈవ్ లిన్ ఒరిజినల్ గా బోల్డ్ అమ్మాయి. ప్రస్తుతం పెళ్లయి ఒక బిడ్డ తల్లి కూడా. అయినా కానీ తనలో ఎంతమాత్రం వేడి తగ్గలేదు అనేందుకు ఇదిగో ఇక్కడ ఈ ఫోటోనే ప్రూఫ్. నన్ను ఇలా చూస్తే జీవితం తలకిందులే! అనేంతగా కవ్విస్తోంది మరి. వేడి పెంచడం ఈ అమ్మడి రెగ్యులర్ హ్యాబిట్. సుదీర్ఘ కాలం బాలీవుడ్ లో ఉన్నా ఈవ్ లిన్ పెద్ద స్టార్ కాలేకపోయింది. బాలీవుడ్ లో యే జవానీ హై దివానీ- యారియాన్ లాంటి చిత్రాల్లో నటించిన ఈ భామ స్టార్ గా బిజీ అయిపోతుందని భావించినా ఆశించిన రేంజుకు చేరలేకపోయింది. బాలీవుడ్ లో సరైన గాడ్ ఫాదర్ లేకపోవడంతో ఈవ్ లిన్ కెరీర్ జర్నీ ఆశించినంతగా సాగలేదు. ఆ క్రమంలోనే ఆస్ట్రేలియలో డాక్టర్ వృత్తిలో ఉన్న తుషాన్ ని వివాహం చేసుకుంది. ఇక పెళ్లి తర్వాతా ఈవ్ లిన్ నటనా కెరీర్ మరింత నెమ్మదించింది. ప్రస్తుతం బాలీవుడ్‌లో రీఎంట్రీ కోసం సిద్ధమవుతోంది. మారిన ట్రెండ్ లో సౌత్ లోను నటించేందుకు ఈ భామ సిద్ధమేనని నిర్మాతలకు సిగ్నల్స్ పంపుతోందట. తాజాగా ఈవ్ లిన్



స్వయంగా షేర్ చేసిన రెడ్ హాట్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారింది. ఈ ఫోటోగ్రాఫ్స్ లో ఈవ్ లిన్ స్పెషల్ గా కనిపిస్తోంది. అమ్మగా మారడానికి ముందు జీవితంలో ఇలా ఉన్నాను. మరపురాని ఇండియా షూట్‌కి తిరిగి వస్తున్నాను – ఎందుకంటే కొన్ని క్షణాలు రెండవ స్పాట్‌లైట్‌కు అర్హమైనవిఅని తాజా ఫోటోషూట్ కి క్యాప్షన్ ఇచ్చింది.







ఈశాన్యామహేశ్వరి

# నెహా షెట్టీ.. డైమండ్ లాంటి గ్లామర్ డోస్

తెలుగు తెరపై ఆకట్టుకునే అందంతో పాటు స్టైల్ స్టేట్‌మెంట్‌ను మిక్స్ చేస్తూ దూసుకుపోతున్న నెహా షెట్టీ.. తన లేటెస్ట్ ఫొటోషూట్‌తో మరోసారి సోషల్ మీడియాను షేక్ చేసింది తెలుగు తెరపై ఆకట్టుకునే అందంతో పాటు స్టైల్ స్టేట్‌మెంట్‌ను మిక్స్ చేస్తూ దూసుకుపోతున్న నెహా షెట్టీ.. తన లేటెస్ట్ ఫొటోషూట్‌తో మరోసారి సోషల్ మీడియాను షేక్ చేసింది. డ్రీమ్‌లా కనిపించే ఓ వైట్ లెహంగా లుక్‌లో నెహా చేసిన అటిట్యూడ్ పాస్.. ఫ్యాషన్ వలయంలో ఉన్నవారిని ఆకట్టుకుంది. ఈ లుక్‌లో ఆమె 'ఐ వాక్డ్ అవుట్ ఆఫ్ ఎ డ్రీమ్ బట్ మేక్ ఇట్ ఫ్యాషన్' అని క్యాప్షన్ పెట్టింది. వైట్ లెహంగాలో నెహా షెట్టీ రాయలుక్‌లో బ్యూటీఫుల్ అనే కామెంట్స్ వస్తున్నాయి. ఈ లుక్‌లో ఆమె ఫోటోలపై నెటిజన్ల నుంచి భారీ స్పందన వచ్చింది. స్పెషల్‌గా ఆమె క్యారిజ్మా, మేకప్, జ్యూవెలరీ అన్ని బ్యూటిఫుల్‌గా బ్యాలెన్స్ అయ్యాయి. ప్రత్యేకించి ఆమె ఇచ్చిన ఐ ఎక్స్‌ప్రెషన్స్ ఈ ఫొటోలకు ఎనలేని గ్రేస్ తెచ్చాయి. నెహా షెట్టీ కెరీర్ విషయానికి వస్తే.. ఆమె మొదటిగా కన్నడ సినిమాల ద్వారా సినీ ప్రపంచంలోకి అడుగుపెట్టింది. తరువాత తెలుగు ఇండస్ట్రీలో డీజే టిల్లు వంటి సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆమె గ్లామర్‌తో పాటు ప్రొఫెషనల్ పెర్ఫార్మెన్స్ కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. 'రూల్స్ రంజన్', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' వంటి సినిమాల్లోనూ నెహా నటనకు మంచి మార్కులు వచ్చాయి.



Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- sigidiamruth404@gmail.com